

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మరియు
"నేటిదినపత్రిక సూర్య"
18వ వార్షికోత్సవం
సందర్భంగా
యాజమాన్యానికి,
సిబ్బందికి,
శుభాకాంక్షలు
Happy Birthday Sir
జడ బాలనాగేంద్ర యాదవ్
కో-ఆర్డినేటర్ జనసేన ప్రచారకమిటి
ప్రకాశం జిల్లా.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మరియు
"నేటిదినపత్రిక సూర్య"
18వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి,
పాఠకులకు శుభాకాంక్షలు
మలగా రమేష్
38వ డివిజన్ కార్పోరేటర్,
జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మరియు
"నేటిదినపత్రిక సూర్య" 18వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు శుభాకాంక్షలు
Happy Birthday Sir
కళ్యాణ్ ముత్యాల
ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి
అయినాబత్తిన రాహుల్
36వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు

# ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు





బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా నదిలోకి అత్యధికంగా నీరు విడుదల చేస్తున్నందున వరద ఉధృతి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. యుద్ధ ప్రాతిపదికను కొల్లూరు మండలం చిలుమూరు లంక గ్రామాన్ని వదిలి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని కలెక్టర్ కోరారు. కృష్ణా నదిలో వరద ఉధృతి పెరగడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ప్రత్యేక అధికారి ఎంవి శేషగిరిరావు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి శనివారం రాత్రి అక్కడకు చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. ఆదివారం ఉదయాన్నే ప్రజలను తరలించాలని అధికారులను ఆదేశించారు. అత్యంత త్వరగా లంక గ్రామాలను వదిలి ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు ప్రజలు తరలిరావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులను ముందుగా తరలించాలని తెలిపారు. కలెక్టర్ అక్కడే ఉండి తరలింపు ఏర్పాట్లను పరిశీలిస్తు న్నారు.ఆయన వెంట జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ - ఎమ్మెల్యే




బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సంద ర్భం గా అక్షయ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో బాపట్ల పురపాలక సంఘం ఉన్నత పాఠశాల నందు జనసేన నాయ కులు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎమ్మె ల్యే వేగేశన నరేంద్ర వర్మ తో కలిసి ప్రారంభించిన లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన యువకులను, కార్యక్రమం ఏర్పాటు చేసిన జనసేన నాయకుడు సాయిబాబాను కృష్ణప్రసాద్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగు దేశం బిజెపి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాలొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని 24 గంటలు ప్రజా శ్రేయస్సు కొరకు హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేశామని జిల్లాలో ఏ మారుమూల ప్రాంతంలో అయినా అనారోగ్యానికి గురైన ప్రజలు తక్షణమే వైద్య సేవలు అందించడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ.బాపట్ల జిల్లాలో తుఫాన్, వరద, ప్రకృతి వైపరీత్యాల వలన డయేరియా, డెంగీ, మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. కాచి చల్లార్చిన నీరు లేదా క్లోరిన్ కలిపిన నీటిని మాత్రమే త్రాగటానికి ఉపయోగించాలి. భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బును ఉపయోగించి చేతులు శుభ్రం చేసుకోవాలి. ఈగల వాలిన ఆహార పదార్థాలు, చెడిపోయిన ఆహార పదార్థాలు గాని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, పానీయలు గానీ,పాడైన చెడిపోయిన కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసము తినరాదని.మలవిసర్జనకు తప్పనిసరిగా వ్యక్తిగత మరుగు దొడ్లు లేదా సామాజిక మరుగుదొడ్లు మాత్రమే వినియోగించాలి. బహిరంగ ప్రదేశాలలో చెడిపోయిన ఆహార పదార్థాలు గానీ చెత్త చెదారాన్ని పార వేయరాదని తెలియజేశారు. అప్పుడే వండిన ఆహార పదార్థాల్ని తాజా ఆహారాన్ని మాత్రమే వినియోగించాలని తెలియజేశారు. వండిన ఆహార పదార్థాలపై, మంచినీటి పైన మూతలు తప్పని సరిగా ఉపయో గించవలసిం దిగా కోరుతు న్నారు. ఇంటి లోపల ఇంటి బయట పరిశుభ్రంగా ఉంచు కోవాలి అన్నారు. ఎవరైనా అనారో గ్యాన్ని గురైనట్లయితే సమీపం లోని వైద్య ఆరోగ్య సిబ్బం దిని, ప్రాథమిక ఆసుపత్రి లేదా పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సహాయాన్ని పొందాల న్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బాపట్ల కార్యాలయంలో అత్యవసర సహాయము నిమిత్తము హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా అందు బాటులో ఉన్న వైద్య ఆరోగ్య సేవలను వినియోగించుకో వాలని కోరారు.

అత్యవసర సమయంలో సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు:

1) ఎస్ రవి రాజు కుమార్. 9515023769
2) పి. ప్రభాకరావు. 7729938778
3) టి. శ్రీనివాసులు. 8121482433
4) కంట్రోల్ రూమ్ నెంబర్: 7382239650

### వర్షం ప్రభావంతో సర్వం కోల్పోయిన
## దిండి గ్రామ ప్రజలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తుఫాను వల్ల గత నాలుగు రోజులు నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలం లోని దిండి పంచాయితీలో మేము నివసించు పూరి ఇల్లు పడిపోయి అంతే కాక ఎప్పటినుండో రొయ్యల చెరువులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము అయితే ఈ వర్షానికి చెరువులకు గండిపడి సర్వం కోల్పోయా మని మరియు వేరుశనగ పంట వేసు కుని వేలకు వేలు పెట్టుబడి పెట్టితే భారీ వర్షంతో వేరుశనగ శాలల్లో నీరు నిలిచి పంట పాడైపోయి నష్టం వాటిల్లిం దని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతు న్నారు. ఈ సందర్భంగా అధికారులు పరిశీలించి మాకు నష్టపరిహారం చెల్లిం చవలసిందిగా ఆదివారం తాసిల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తాసిల్దార్ జేమ్స్ పాల్ కి మరియు వీఆర్వో స్వామిల్ వినతి పత్రం అందజేశారు. అందించిన వారి లో దిండి మాజీ సర్పంచ్ యేమినేని వెం కటరమణ, సుజాత, కాసుల శివయ్య, కే గోవిందరాజు, వై గంగయ్య, కొక్కిలి గడ్డ శ్రీనివాసరావు, గ్రామస్తులు ఉన్నారు.

## చెరువులను తలపిస్తున్న వరిపొలాలు





నగరం, మేజర్‌న్యూస్ : గత రెండురోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షం ఆదివారం శాంతిం చింది. వరిపొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. గతంలో పల్లపు ప్రాంత భూములు నీటమునిగాయి. కానీ నేడు కురిసిన అతి భారీ వర్షానికి మెరక భూము లు సహితం నీటితో నిండివుండటంలో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. ఇప్పటికే వరినాట్లు పూర్తిచేసిన పొలాలు నీటితో మునిగిపోవటంతో మొక్కలు కుళ్ళిపోతాయనే భయం వ్యక్తం చేస్తున్నారు. మరోప్రక్క నాట్లు పడని పొలాల్లో నాట్లు పూర్తిచేసేందుకు సిద్ధంగా వున్న నారుమళ్ళు నీటితో మునిగిపోవటంతో కుళ్ళిపోయి ఎం దుకూ పనికిరాకుండా పోతాయేమోనని రైతులు దిగా లు చెందుతున్నారు. ఇప్పటికే అందినకాడికి అప్పులు తెచ్చి వరిపొలాలపై పెట్టుబడి పెట్టామని, మరలా అప్పులు చేసి వరిపైరు వేసే స్థితిలో లేమంటూ కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మం డల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు మండలంలోని పలు ప్రాంతాల్లోని పొలాలు పరిశీలించి రైతులకు తగు సూచనలు అందజేస్తున్నారు. పొలంలో నిల్వవున్న వర్షపు నీటిని తీసివేసి 30 కిలోల యూరియాతోపాటు 15 కిలోల ఎంఓపి అదనంగా వేసుకోవాలన్నారు. బిఎ ల్‌బి వచ్చే అవకాశం ఉన్నందున పొటాష్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. నేరుగా విత్తిన వరిలో నెల రోజుల లోపు వున్న పంటలో మొక్కలు చనిపోతే ఒత్తుగా ఉన్నచోట మొక్కలుపీకి నాటుకోవాలని లేదా కొత్తగా వరినారు తెచ్చినాటాలని సూచించారు. వర్షానికి ఎలుకలు ఉధృతమయ్యే అవకాశం వున్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసికొని వరిపైరును కాపాడుకోవాలని రమేష్‌బాబు సూచించారు.

## మాజీ సైనికుడిని పరామర్శించిన తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం గడియార స్తంభం సెంటర్లో శనివారం రాత్రి కారు అదుపుతప్పి గుద్దిన కారణంగా గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొందుతూన్న మాజీ సైనికుడు అద్దంకి రామారావు ని పరామర్శించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, మేకా ఏడుకొండల రావు, తాడివాక రుఖమదర రావు, పసుపులేటి ప్రసాద్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అడిషనల్ ఎస్పీ



రేపల్లే, మేజర్‌న్యూస్: పెనుమూడి ఘాట్ లోతట్టు ప్రాం తాలలో జిల్లా అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్, ఆదివారం పర్యటించారు. ప్రజలకు తగు సూచనలు, సలహాలు చేశారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ఎవరూ కూడా నదులు, వాగులు దాటడం వంటి తప్పిదాలు చేయొద్దని తెలిపారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతినిత్యం పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని వారికి ధైర్యాన్ని చెప్పారు. అడిషనల్ ఎస్పీ వెంట రేపల్లె సీఐ మల్లికార్జున్ రావు అడవుల దీవి ఎస్సై, చందోలు ఎస్సై, వారి సిబ్బంది ఉన్నారు.

## మొక్కలు నాటిన జన సైనికులు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ముత్తయ్య పాలెం ఫారెస్ట్ ప్రాంతం నందు ఖాళీ స్థలాలలో రేపు జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ సందర్భంగా ఆదివారం బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన పార్టీ శృంగారపురం యూత్ ఆధ్వర్యంలో సుమారు 500 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ రేపు పట్టణంలో వివిధ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమం జనసేన పార్టీ జెండా ఆవిష్కరణలు, పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్ లు కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని నామన వెంకట శివన్నారాయణ పిలుపునిచ్చారు.

## తులసి మొక్కలు పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శీలంవారి పాలెం లోని రామాలయం దగ్గర దేశావలి మొక్కలలో ఒక టైన తులసి మొక్కలను పంపిణీ చేశారు బండ్రెడ్డి రజని.

18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 2 సెప్టెంబరు 2024 | పేజీలు 8



# ఘనంగా ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు

**ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఉపయోగం**

**ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ముత్తుముల అశోక్‌రెడ్డి**





ఒంగోలు, మేజర్‌న్యూస్: సిద్ధార్థ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో పాల్గొన్న విజేతలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. కరాటే మాస్టర్ నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో ఈ కరాటే పోటీలు జరిగాయి. ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని అటువంటి వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనార్ధన్ అన్నారు. క్రీడలకు తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఒంగోలు మహాలక్ష్మి కళ్యాణ మండపంలో జరిగిన ఇంటర్ స్టేట్స్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి సుమారు 600 మంది కరాటే విద్యార్థులు పాల్గొనడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సిద్ధార్థ కరాటే అకాడమీకి మా వంతు సహకారం ఎప్పుడు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, ప్రతిభ కళాశాలల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, కరాటే స్టేట్ ఎస్‌కెడిఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్ కేఎంఎల్ శాస్త్రి, డాక్టర్ గుండవరపు రాఘవ, హర్షిణి విద్యాసంస్థల అధినేత జి.రవికుమార్, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మండవ సుబ్బారావు, కుర్రా భాస్కర్‌రావు, నల్లూరి జయప్రకాష్ నారాయణ, కరాటే కోచ్‌లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగి ముగ్గురు విద్యార్థులు మృతి

**కొత్తపల్లి గ్రామంలో విషాదఛాయలు**

**కన్నీరుమున్నీరుగా విలపించిన తల్లిదండ్రులు**







పెద్దారవీడు, మేజర్‌న్యూస్: కొత్తపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పంట పొలానికి ఏర్పాటు చేసుకున్న నీటి కుంటలోకి దిగిన ముగ్గురు విద్యార్థులు ఊపిరాడక మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఆదివారం సెలవు కావడంతో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వాన ఆదివారం మధ్యాహ్నం కొంచెం తెరపివ్వడంతో విద్యార్థులు ఆటలాడుకుంటూ గ్రామ సమీపంలోని ఓ రైతు ఏర్పాటు చేసుకున్న నీటి కుంట వద్దకు వెళ్లారు. ఈ ఘటనలో మృతి చెందిన కొత్తపల్లి శివ (11) మార్కాపురంలోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలో 6వ తరగతి చదువుతున్నాడు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న ఆరవీటి ఏడుకొండలు (9), కొత్తపల్లి మను (9) మృతి చెందారు. మృతుల్లోని ఓ విద్యార్థి కాలుజారి నీట మునగడంతో ఆ విద్యార్థిని రక్షించబోయిన విద్యార్థులు నీటి కుంటలో జారిపడి మృతి చెందడం జరిగింది. మిగతా ఇద్దరు ముగ్గురు విద్యార్థులు ఈ విషయాన్ని సమీపంలోని గ్రామస్తులకు తెలపడంతో వచ్చి చూడగా అప్పటికే మృతి చెందిన విద్యార్థులను బయటకు తీయడం జరిగింది. అనంతరం మార్కాపురంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మృతి చెందినట్లు నిర్ధారించారు. విద్యార్థుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలిసిన అధికారులు సబ్ కలెక్టర్ రెవెన్యూ పోలీసు అధికారులు నీటి కుంటను పరిశీలించారు.

### విద్యార్థుల మృత్యువాత కలచివేసింది: మంత్రి స్వామి

ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం ఎస్.కొత్తపల్లిలో ముగ్గురు విద్యార్థులు నీటి కుంటలో పడి మృతిచెందిన ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విచారం వ్యక్తం చేశారు. విద్యార్థుల మరణ వార్త తన మనసును తీవ్రంగా కలిచివేసిందని, ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న చిన్నారులు నీటి కుంటలో పడి చనిపోవడం బాధాకరమన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు తగ్గేవరకు పిల్లలను బయటకు పంపొద్దని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్వామి తెలియజేశారు.

# మత్స్యకారుల ఆచూకీ లభ్యం

**చేపలవేటకు వెళ్లి తప్పిపోయిన మత్స్యకారులు - విశాఖ తీరంలో చిక్కుకున్న మత్స్యకారులు**

**మంత్రి అనగాని, హెూంమంత్రి అనిత, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి**

**సెంట్రల్ కమాండ్‌ను అప్రమత్తం చేసిన మంత్రులు - రంగంలోకి దిగిన కోస్ట్ గార్డ్స్, తీరంలో గాలింపు**

**ఊపిరిపీల్చుకున్న మత్స్యకార కుటుంబాలు**

జీవనోపాధి కోసం సముద్రంలో చేపల వేటకు వెళ్ళి తప్పిపోయిన చిన్నగంజాం మత్స్యకారుల ఆచూకీ లభ్యమైంది. చెన్నై నుంచి విశాఖపట్నం సముద్రతీరంలో చేపలవేటకు వెళ్లిన మత్స్యకారులు భారీ వర్షాల నేపథ్యంలో గత నాలుగు రోజులుగా ఎలాంటి సమాచారం లేదు. ఈ విషయాన్ని స్థానిక కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి విషయాన్ని రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హెూం మంత్రి వంగలపూడి అనితలకు వివరించారు. దీంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వెంటనే గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. సంఘటన సంబంధించి మత్స్యకార బంధువులు తెలిపిన వివరాలు ఇలా ప్రకారం... చిన్నగంజాం మండలం, మోటుపల్లి పంచాయతీ రుద్రమంబాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు కొండూరి రాముడు తండ్రి అంజయ్య, బసన్నగారి జయరాజు తండ్రి భద్రయ్య, కాటంగారి బాబురావు తండ్రి మారయ్య, ఆవల మునియ్య తండ్రి రాములుతో పాటు ఆరుగురు వ్యక్తులు జీవనపాధి నిమిత్తం ఆగస్టు 23న చెన్నై నుండి విశాఖపట్నంకు బోటు శ్రీమహాలక్ష్మి ఐరన్ బోటు నెం. IND TN 02 MM 2210 చేపల వేటకు వెళ్లారు. నాలుగు రోజులుగా వారి ఆచూకీ లభించలేదు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం నేపథ్యంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల ఫోన్లు కలవకపోవడంతో సదరు బోటు యజమానిని సంప్రదించారు. విశాఖపట్నం సముద్రపు తీరానికి 150 కి.మీ. దూరంలో బోటు మరమ్మతుల గురైనట్లు తెలిసిందని వివరించారు. దీంతో బోటు సముద్రంలో చిక్కుకుందని నిర్ధారణకు వచ్చారు. రుద్రమంబాపురానికి చెందిన ప్రళయకారి వెంకటేష్ ఈ విషయాన్ని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ వెంకట మురళి దృష్టికి తీసుకెళ్లారు. వారిని రక్షించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రులు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. విశాఖ సముద్ర తీరంలో బోటు మరమ్మతులు గురైనట్లు సహచర మత్స్యకారులు పేర్కొనడంతో ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మంత్రుల ఆదేశాలతో వెంటనే సెంట్రల్ కమాండ్ అప్రమత్తమైంది. రక్షించేందుకు రంగంలోకి దిగిన కమాండ్ కంట్రోల్, కోస్ట్ గార్డ్స్ విశాఖ సముద్ర తీరంలో గాలింపు చర్యలు చేపట్టారు. దీంతోపాటు రెవెన్యూ యంత్రాంగం రక్షణ దిశగా చర్యలు చేపట్టింది.

### మత్స్యకార కుటుంబాలకు అండగా...

పొట్టకూటి కోసం వెళ్లి తప్పిపోయిన మత్స్యకార కుటుంబాలకు మేమున్నామంటూ మంత్రులు అనగాని, అనిత, ఎమ్మెల్యే ఏలూరి భరోసా ఇచ్చారు. వారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేలా అధికార యంత్రాంగాన్ని క్షణాల్లో అప్రమత్తం చేశారు. రెండు జిల్లాల అధికారులతో అనుక్షణం సంప్రదింపులు చేస్తూ అటు కమాండ్ కంట్రోల్ ఇటు కోస్ట్ గాడ్స్ తో సమన్వయం చేస్తూ వారి ఆచూకీ కనుగొన్నారు.

### ఆచూకీ లభ్యం....

విశాఖ సముద్ర తీరంలో కోస్ట్ గార్డ్స్ గాలింపులో బోటు ఆచూకీ లభ్యమైనట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. విశాఖ తీరానికి 150 నుంచి 200 కిలోమీటర్ల దూరంలో బోటు ఉన్నట్లు గుర్తించారు. బోట్ డ్రైవర్ తో కోస్ట్ గార్డ్స్ మాట్లాడారు. వారికి అవసరమైన ఆహారం ఉందా లేదా అడిగి తెలుసుకున్నారు. సముద్రం ఒడ్డుకు చేర్చేందుకు అవసరమైన ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

### ప్రతిక్షణం అధికారులతో సంప్రదింపులు

మత్స్యకారులను రక్షించేందుకు రెవిన్యూ మంత్రి అనగానే సత్యప్రసాద్, హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు జిల్లా కలెక్టర్, విశాఖ రెవిన్యూ అధికారులు, కోస్ట్ గార్డ్స్, కమాండ్ కంట్రోల్‌తో ప్రతిక్షణం సంప్రదింపులు జరుపుతున్నారు. గంట గంటకు వారి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. సముద్రంలో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

### మత్స్యకార కుటుంబాల్లో ఆనందం

చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాల్లో సముద్రంలో బోటు చిక్కుకుందనే వార్తతో ఆందోళన చెందాయి. విశాఖ సముద్ర తీరంలో చిక్కుకున్న వారిని కాపాడడం ఎలా తెలియక కలత చెందారు. అందరివాడు ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే ఏలూరిని సంప్రదించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి ప్రభుత్వంలో తనకున్న సాన్నిహిత్యం మంత్రులతో సన్నిహిత సంబంధాలతో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. బోటు ఆచూకీ లభ్యం కావడం బోటులో మత్స్యకారులు క్షేమంగా ఉన్నారని సమాచారంతో మత్స్యకారుల్లో ఆనందం వెల్లివిరిసింది. దీంతో రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హెూం మంత్రి అనిత, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా రెవెన్యూ యంత్రంగానికి మత్స్యకార కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మీ కోసం రద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం తాత్కాలికంగా రద్దు చేశామని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కృష్ణ నది వరద ఉధృతి పెరిగి విపత్తు నిర్వహణ చర్యలలో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులంతా నిమగ్నమై ఉన్నందున సోమవారం పిజిఅర్ఎస్ రద్దు చేశామన్నారు. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లాలోని ప్రజలు గమనించి కలెక్టరేట్ కి సోమవారం ఎవరూ రావద్దని ఆయన కోరారు.

# ఎన్‌డిఆర్‌ఎఫ్, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసిన ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షితమైన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు. ఎగువ నుండి వస్తున్న వరద కారణంగా ప్రకాశం బ్యారేజ్ గేటులు తెరవడం వల్ల కృష్ణా నదిలో వరద ఉధృతి పెరగడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ప్రత్యేక అధికారి ఎంవి శేషగిరి బాబు లతో కలిసి జిల్లా ఎస్పీ కొల్లూరు మండలంలోని చిలుమూరు లంక గ్రామ ప్రజలను అప్రమత్తం చేసి ఆదివారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాసాలకు తరలించారు. అనంతరం ఎస్పీ లంక గ్రామాలను, అరవిందా వారిది వద్ద కృష్ణానది ప్రవాహాన్ని పరిశీలించారు. వారధి వద్ద కృష్ణానది కరకట్ట బలహీనంగా ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని, కరకట్ట తెగితే కొల్లూరు, లంక గ్రామాలు ముంపునకు గురికావచ్చునని, రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉన్నదని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ అదికారులు, సిబ్బందితో, ఎన్ డి ఆర్ ఎఫ్, రెస్క్యూ బృందాలతో ప్రత్యేకంగా సమావేశమై వారు నిర్వహించవలసిన విధులు గురించి దిశా నిర్దేశం చేశారు. తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజ్ గేట్లను తెరుస్తుండడంతో దిగువన బాపట్ల జిల్లాలోని కృష్ణానది పరివాహక



ప్రాంతాలైన కొల్లూరు, రేపల్లె మండలాల్లోని లంక గ్రామాలు వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉండడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఎస్పీ కల్వర్టుల వద్ద, వంతెనల వద్ద, లోతట్టు ప్రాంతాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినారు. కొల్లూరు మండలంలోని చిలుమూరు లంక గ్రామంలో ప్రత్యేక అధికారితో పాటు జిల్లా కలెక్టర్ సమక్షంలో గ్రామంలో పర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పనురావాసాలకు వెళ్లాలని అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృష్ణా నది పరి వాహక ప్రాంతంలోని లోతట్టు లంక గ్రామాల చుట్టుపక్కల వరద ఉధృతి పెరిగిందన్నారు. వరద ముంపునకు గురవ్వడానికి అవకాశం ఉన్న గ్రామాలలోని ప్రజలు ప్రభుత్వం సూచించిన పునరావసాలలోకి చేరుకోవాలన్నారు. వరద ఉధృతి తగ్గేవరకు ప్రయాణాలు చేయవద్దని, పొంగి పొర్లుతున్న వాగులు, వంకలను దాటి వెళ్లే ప్రయత్నం ఎవరు చేయవద్దన్నారు. గత పరిణామాలను దృష్టిలో ఉంచుకొని అడిషనల్ ఎస్పి టి.పీ విఠలేశ్వర్ ఆధ్వర్యంలో ఇద్దరు డిఎస్పీలు, ముగ్గురు సిఐలు, 15 మంది ఎస్ఐలతో కలిపి సుమారు 250 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో కృష్ణానది పరివాహక లోతట్టు ప్రాంతాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముంపు తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న ప్రాంతాలలో ఎన్డీఆ ర్ఎఫ్, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉంటుందన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలి పోలీస్ వ్యవస్థ నిత్యం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలందరూ సంయమనంతో పోలీసు, రెవిన్యూ వారు ఇచ్చే సూచనలు పాటిస్తూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అక్కడ వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేశారని తెలిపారు. ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పి టి.పీ విఠలేశ్వర్, రేపల్లె డిఎస్పి టి. మురళీకృష్ణ, ఇతర పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కడచిన మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు,వరద ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య సమస్యల పట్ల జాగ్రత్తలు పాటించాలని బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ప్రజలను కోరారు.భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం ను మరియు మెడికల్ క్యాంప్ ను ఆయన పరిశీలించి బాధితులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఆర్. డి. ఓ రవీందర్ తో కలిసి పరిశీలించారు.వరద ముంపు బాధితులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అధికారులనుఆయన ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా వరద ముంపున గురైన పంట పొలాలను ఆయన పరిశీలించారు.ఈయన వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కృష్ణానది పరివాహక ప్రాంతంలో దిగు నివసిస్తున్న లంక గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు రావాలని తెలియజేసి అక్కడ వారితో మాట్లాడారు. పునరావాస కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.బాధితులకు అందించాల్సిన ఆహారం తీసుకోవాల్సిన జాగ్రత్తలు అదికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.లంక గ్రామాల పర్యటనలో ఎంపీ వెంట చెరుకుపల్లి తహసిల్దారు సిహెచ్ పద్మావతి, చుండూరు తాసిల్దార్ డీ మల్లికార్జునరావు,భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్,ఈ ఓ పి ఆర్ డి టి.ఊహారాణి,మండల సర్వేయర్ బి శ్రీనివాసరావు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. అత్యవసరం అయితే తప్పించి ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని జలమయమైన లోతట్టు ప్రాంతాల్లో రోడ్డు,రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడకుండా రెవెన్యూ, యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడిన చోట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలని వర్షాలకు ఉధృతంగా ప్రవహించే వాగుల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని కోరారు. పలు చోట్ల విష జ్వరాలు ప్రబలిన నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేప ట్టాలని ఆదేశించారు. అలాగే ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో చెరువులు నిండుతాయి అలాంటి చోట్ల నీటిపారుదల శాఖ అధికారులు చెరువులను నిత్యం పర్యవేక్షించాలని అవసరమైతే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయడంతో పాటు ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్లినవారు జాగ్రత్తగా తీరం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనగాని సూచించారు.

# నీట మునిగిన పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం మూలపాలెం గ్రామం నందు నీట మునిగిన పొలాలను రైతులతో కలసి పరిశీలించారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ. భారీ వర్షాలకు నీట మునిగిన పొలాల చిత్రాలు ఫోన్‌లో తీసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు పంపించారు. శాసనసభ్యుడు ఆదేశాల మేరకు ప్రోక్లనర్ సాయంతో గుర్రపు డెక్కను తొలగించిన ఇరిగేషన్ ఏఐ. ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతులు మాట్లాడుతూ సరైన సమయంలో బాపట్ల శాసనసభ్యులు తగు చర్యలకు ఆదేశాలు ఇవ్వటం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయటం మాకెంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. గతంలో ఇటువంటి వరదలు రాలేదని సుమారు పది సంవత్సరాల క్రిందట ఇలాంటి పరిస్థితి ఎదుర్కొన్నామని అన్నారు. పొలాల్లో నిండిన నీరు మొత్తం



తరలించాలంటే కనీసం రెండు రోజులు పడుతుందని అన్నారు. రొయ్యల చెరువులో చేపల చెరువుల వల్ల మాకు ఈ పరిస్థితి ఏర్పడిందని వాటిపై తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు విజ్ఞప్తి చేశారు.

# 28వ రోజుకు చేరిన శ్రావణమాస పూజలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రావణ మాస పర్వదినాల సందర్భంగా 28వ రోజు ఆదివారం పారాయణ కార్యక్రమం పాతూరి కాంతారామశర్మ-ధర్మపత్ని శ్రీవల్లి గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తి నవవిధాలుగా ఉంటుందని తెలిపారు. కొందరు రాగులు మరికొందరు విరాగులు. అమ్మని కోరికలతో ఆరాధించేవాళ్లు రాగులు.కష్టం కలిగినప్పుడే అమ్మని ఆరాధించే వాళ్ళు విరాగులన్నారు. ధనం కోసం ఆరాధించే వాళ్ళు మరికొందరన్నారు.అమ్మ గురించి తెలుసుకోవాలి, ఆ జగన్మాత ఎవరు ఈ సృష్టికి మూలం ఏమిటి అనే విషయాలు గురించి తెలుసుకునే వాళ్ళు కొందరు. విరాగులు అమ్మ యొక్క జ్యోతి స్వరూపాన్ని తమ హృదయములోనే దర్శిస్తూ జీవన్ముక్తిని పొందు తారన్నారు. ఎవరెవరు ఏ కోరికలు కోరుకుంటే ఆ కోరికలు తీర్చే తల్లి ఆ జగన్మాత అని ఆమె పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కౌత రాజేష్ ధర్మపత్ని నీరజ, శైలజ, శ్రీజ, కన్యాకుమారి,సూర్యప్రభ,మరియు అరుణ, పార్వ తి,ధనలక్ష్మి, నళిని,శ్రీ వాణి,గృహలక్ష్మి,హేమపద్మ, శశి, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## సమాజ సేవగా 'జనసేనాని' పుట్టినరోజు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుక సందర్భంగా సోమవారం జనసైనికులు సమాజ సేవకు కృషి చేయాలని గుంటూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ జన సైనికులను కోరారు.ఆదివారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా కోస్తా ప్రాంత ప్రజలు పలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని,ఈ సందర్భంగా వారికి జన సైనికులు భరోసా కల్పించాలని ఆమె కోరారు.సాగు చేసిన పంట నీట మునిగి ఏమి చేయాలో అర్థం కాని రైతన్నలకు జనసేన నాయకులు,కార్యకర్తలు చేదోడుగా ఉండాలని ఆమె కోరారు.రైతన్నకు ఆరంభంలోనే ప్రకృతి విలయతాండవం చేసిందని ఇటువంటి ఇబ్బందులు గుండె ధైర్యంతో ఎదుర్కోవాలని ఆమె రైతులను కోరారు.

## వరదలపై అలర్ట్ ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజలు, పశువుల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. కృష్ణా నది వరద ఉధృతి పెరగడం లంక గ్రామాలు జల దిగ్బంధం అయ్యే పరిస్థితి ఏర్పడడంతో జిల్లా కలెక్టర్ వెంకట మురళి కొల్లూరు మండలంలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం కొల్లూరు మండలంలోనే జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రాకార్ జైన్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబులతో జిల్లా కలెక్టర్ సమావేశం అయ్యారు. అనంతరం టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్‌లతో మాట్లాడారు. సహాయక చర్యలపై ఆయా శాఖల అధికారులకు ఆయన మార్గనిర్దేశం చేశారు. లంక గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ చెప్పారు. 20 (హ్యాబి టేషన్స్) నివాస ప్రాంతాలలో సుమా రు 20వేల మంది ప్రజల సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వరద ఉధృతి పెరగడంతో ఆయా గ్రామాలకు రహదారుల సంబంధాలు తెగిపోయాయన్నారు.

# 3 నుండి పొలం పిలుస్తోంది

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఈ నెల 3వ తేదీ నుంచి డిసెంబర్ ముప్పై ఒకటవ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలా వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా పొలం పిలుస్తుంది పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏలు నిర్మలా కుమారి, రమేష్, టెక్నికల్ ఏఓ మాల్యాద్రి, మండల వ్యవసాయ అధికారి డి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.








# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కొండేపి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయ ఆదేశాలతో హౌసింగ్ పిడి మండల స్పెషల్ ఆఫీసర్ పెరుగు శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో తాసిల్దార్ కార్యాలయంలో పి.మురళి అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. అసని తుఫాన్ ప్రభావంతో ఏవైనా ఇబ్బందులు జరుగుతాయని ముందస్తు సమాచారం మేరకు అధికారులతో సమన్వయంగా సమావేశం ఏర్పాటు చేసి మండల స్థాయి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అట్లేరు వాగులను పరిశీలించడం జరిగింది. తదుపరి గురుకుల బాలికల పాఠశాలను అధికారులు తనిఖీ చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని అసని తుఫాను ప్రభావం ప్రకాశం జిల్లా పైన అందులో సముద్ర తీరానికి దగ్గరగా ఉన్న కొండపి నియోజకవర్గానికి ప్రభావితం ఎక్కువగా ఉంటుందని ఆలోచనతో ముందస్తు సూచన మేరకు అధికారులు అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.మురళి, ఎస్సై కృష్ణ బాజీ బాబు, ఫైర్ స్టేషన్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, హౌసింగ్, వెటర్నరీ, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత ఫలాభిషేకం పూజలు దేవస్థానం ప్రధాన అర్చకులు యం.సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో అర్చకబృందం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ఇతరదేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో విశేషాలంకరణ చేసి పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలోని గోశాలలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులతో స్వామివారికి మేళతాళాలు భక్తుల నామస్మరణలతో మహానైవేద్యం సమర్పించి అనంతరం పూజలుచేసి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ట్రస్టుబోర్డు మాజీమెంబర్లు చావా సుబ్బయ్య, జిలకర అంజలీదేవి నారాయణమూర్తి, నల్లమడుగుల ఎంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, ఇరగని చినమాలకొండయ్య కుటుంబ సభ్యులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై ఎస్సై దాడి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఓ పేకాట స్థావరంపై ఆదివారం ఎస్ఐ రవీంద్రారెడ్డి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 4310 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మండలంలో భారీగా మద్యం పట్టివేత

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలం చెట్టిచెర్ల వద్ద ఆదివారం అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని ఎస్సై రవీంద్రారెడ్డి అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వద్ద నుండి 210 క్వాటర్ల మద్యం బాటిల్లు 12 బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

# రాష్ట్ర మరాఠ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరాఠ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు జరిగింది. రాష్ట్రం, 13 జిల్లాల నుండి మరాఠ బంధువులు పాల్గొని నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఒంగోలు మరాఠ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు అంబరపు వెంకటేశ్వరరావు, యం.వీరు. కాళే వెంకటేశ్వర్లు, ఎ.వెంకట నాగేంద్ర బాబు అధ్యక్షులు, సుబ్రహ్మణ్యం సెక్రటరీ, జి.గంగా రాము ట్రెజరర్, సోమాసి శివప్రసాద్, శంకర్, కాళే కృష్ణ మోహన్, డి.ప్రభాకర రావు, కాళె వెంకట సుబ్బయ్య, కాళే సుబ్బారెడ్డి, జాజం తిరుమల రావు, ఝాన్సీ యాదవ, అంబోరు కోటేశ్వరరావు, జాజం సత్యం, యం.భాస్కర్‌లు ప్రమాణం స్వీకరించారు.

# తులశమ్మ మృతికి ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు, వీరన్నపాలెం గ్రామానికి చెందిన యార్లగడ్డ తులసమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తులశమ్మ మృతి తీవ్ర విచారకరమన్నారు. ఆమె మరణం తెలుగుదేశం పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. తొలి జడ్పిటిసిగా అభివృద్ధిలో కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీకి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# భైరవకోనలో పోలీసు అధికారుల పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం పామూరు సిఐ యం.భీమానాయక్, ఎస్ఐ బి.ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం అర్చకులు సిఐ, యస్ఐలను దేవస్థానం పట్టువస్త్రాలతో పూలమాలలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ భీమానాయక్ భైరవకోన విశిష్టతను గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక జలపాతం వద్ద అధికంగా కురుస్తున్న వర్షాలకు నీరు అధికంగా వస్తున్నందున ప్రమాదాలు జరగకుండా జలపాతం వద్దకు పర్యాటకులు భక్తులు వెళ్లకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అవసరమైన పక్షంలో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దేవస్థానం సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా ఆదివారం సెలవుదినం కావడం వర్షాలు కురుస్తున్నందున జలపాతం వద్ద సుమారుగా నీరు పడుతుండటంతో పర్యాటకులు భక్తులు అధికసంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ భీమానాయక్, ఎస్ఐ ప్రేమ్ కుమార్, అర్చకబృందం, దేవస్థానం సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.



# నల్లమలలో భారీ వర్షం

### - శ్రీశైలం ఘాట్‌లో విరిగిపడ్డ కొండచరియలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల తుమ్మలపల్లి మధ్యలో భారీ వర్షం కురవడంతో పలు చోట్ల ఘాట్ రోడ్లపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో జెసిబి సహాయంతో వాటిని తొలగించే ప్రయత్నం పోలీసులు చేశారు.

# నేడు వైయస్ఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: దివంగత ముఖ్యమంత్రి, మహానేత, స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరుగుతుంది. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది.

# భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వై.చెర్లోపల్లి లో వర్ష కారణంగా పొంగిపొర్లుతున్న వాగును సందర్శించి టిడిపి మండల అధ్యక్షులు ఏరువ మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, టిడిపి నాయకులు పొంగిపోతున్న వాగును పరిశీలించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు వంకలు పొంగుతున్నాయి అన్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. వాగు వర్షానికి నీటి వృద్ధిశ్రత పెరిగి చెప్టా పై నుండి పొంగి పొర్లుతుంది. వాగు వద్దకు చేరుకుని పరిశీలించారు. అదేవిధంగా గంటవానిపల్లె వాగు, తిమ్మాపురం బ్రిడ్జి చిన్న దోర్నాల వాగు వల్ల దోర్నాల, మార్కాపురం వాహనాలు దారి మళ్లించడం జరిగింది. నీరు పారుదల వృద్ధిశ్రత్తంగా ఉండటంతో స్థానిక ప్రజలకు పలు సలహాలు తెలియజేశారు. యువకులు ఈత కోసం అని వాగుల వద్దకు వెళ్లొద్దని యువతకు సూచించారు. అలానే ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా కరెంట్‌తో అప్రమత్తంగా ఉండాలని ప్రజలని కోరారు. రైతులు పొలాలకు వెళ్లే సమయంలో ఎటువంటి విద్యుత్ స్తంభాలను పెట్టుకోవద్దని తెలిపారు. అలానే వర్షం పడుతున్న సమయంలో ద్విచక్రవాహనాలపై ప్రయాణాలు కూడా తగ్గించాలని అత్యవసర పరిస్థితుల్లోనే ద్విచక్ర వాహనం ఉపయోగించాలని అన్నారు. రోడ్లపై ఉన్న తేమ కారణంగా బైక్ అదుపు తప్పే ప్రమాదం ఉందని తెలిపారు.అలానే తల్లిదండ్రులు మైనర్స్‌కి ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని అక్కడ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమినాయకులు పాల్గొనడం జరిగింది.





# తీగలేరు వాగు ఉధృతిని పరిశీలించిన ఎరిక్షన్ బాబు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాల గ్రామంలోని తీగలేరు వాగును యర్రగొండ పాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరిశీలించారు. రాకపోకలకు స్తంభించాయని తహసీల్దార్ కిన్నెర శాంతి తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగును ఎవరు దాటకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. 24 గంటలు అధికారులు పర్యవేక్షణ చేస్తుండాలని ఎరిక్షన్ బాబు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు ఏరువ మల్లికార్జునరెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, ఎస్.కె మంజూరు, వెంగల్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ, ఆర్ఐ నాగేశ్వరావు, అధికారులు పాల్గొనడం జరిగింది.



# విద్యార్థులతో తహసీల్దార్ మధ్యాహ్నం భోజనం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని మార్కాపురం రోడ్డులో ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఎస్సీ-1 బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తహసిల్దార్ హరిబాబు ముందస్తు చర్యలో భాగంగా వసతి గృహాన్ని సందర్శించారు. ఇటీవల రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి విద్యార్థులు ఇబ్బంది పడకుండా పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆడిటోరియంలో రాత్రి వారికి వసతి ఏర్పాటు చేశారు. వసతి గృహం విద్యార్థులపై ప్రత్యేకత దృష్టి పెట్టారు. వారితో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అలాగే విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని వార్డెన్‌ని ఆదేశించారు.

# 4న జరిగే యూనియన్ల సమావేశాన్ని జయప్రదం చేయండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈ నెల 4వ తేది రామతీర్థంలోని వి.టి.సి.సమావేశం హాలులో చీమకుర్తి ప్రాంతంలోని గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘాల సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కాట్రగడ్డ రమణయ్య, నూకల సురేంద్ర కుమార్, గౌరవాధ్యక్షులు గోగినేని నాగయ్య, షేక్ అహ్మద్



భాషా తెలిపారు. ఆదివారం స్థానిక పాలిషింగ్ యూనిట్ల సెలవు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. స్థానిక గంగా ఎక్స్‌పోర్ట్ పాలిషింగ్ యూనిట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ పాలిషింగ్ యూనిట్లు సంక్షోభం దిశలో ఉన్నాయని, పరిశ్రమను గట్టి ఎక్కించే దిశగా యజమానుల సంఘాలు చర్చించుపోవడానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చీమకుర్తి, ఆర్.ఎల్.పురం, బూదవాడ, ఏలూరు రోడ్ ప్రాంతాల యూనిట్ల యజమానులందరూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్.కె.అప్పాలేహ, ఎస్.కె.షరీఫ్, రామకృష్ణ, గొల్లపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోర్కెలు తీర్చే తల్లి గుంటిగంగా భవాని



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రంగుంటి గంగ సన్నిధిలో గంగా భవానీ అమ్మవారికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి మెట్టల బాలరాజు యాదవ్, పి.విజయ లక్ష్మి, అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఎన్.కామేశ్వర శర్మ, ప్రకాశరావు శర్మ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మ వారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ పి.కార్తీక్, చైర్మన్ కొనన గురుబ్రహ్మం రికార్డు అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# యువతి ప్రసవానికి ముస్లిం యూత్ సొసైటీ రక్తదానం



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కాశికుంట గ్రామానికి చెందిన దేవసూత్ విజయ భాయి అనే యువతి పురిటి నొప్పులతో బాధపడుతూ తిరుమల నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతూ డెలివరీ ఆపరేషన్ కోసం ఏ పాజిటివ్ రక్తం అవసరం వచ్చింది బంధువులు ముస్లిం యూత్ సొసైటీ వారిని సంప్రదించారు. సొసైటీ అధ్యక్షులు ఇస్మాయిల్ వెంటనే స్పందించి సొసైటీ సభ్యులు షేక్ మహమ్మద్ రఫీ చేత రక్తం దానం చేయించి తల్లి బిడ్డ ప్రాణాలు కాపాడారు. మూడవసారి రక్తదానం చేసిన షేక్ మహమ్మద్ రఫీను షీల్డు బహూకరించి సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ ఇస్మాయిల్, వనపర్తి అచ్చిబాబు, ముడావత్ రమణ సింగ్ నాయక్, (టీచర్) సొసైటీ సభ్యులు సయ్యద్ ముక్తియార్, షేక్ చోటు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వక్కలగడ్డ మల్లికార్జునకి ఇమ్మడి కాశీనాధ్ జన్మదిన శుభాకాంక్షలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునకి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, విజయరావు నరసింహారావు, ఇమ్మడి తేజేష్, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఇ.పిచ్చయ్య, శివ సింగ్, ఆది నారాయణ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.





# పదవీ విరమణలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సీతారామ, ఎంబి ఆర్, విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపాలలో జరిగిన పలువురి పదవీ విరమణ కార్యక్రమాలలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. పాదలకొండపల్లె గ్రామానికి చెందిన గాజులపల్లె ప్రతాప్ రెడ్డి, పట్టణానికి చెందిన నంద్యాల శ్రీనివాసులు, సూరె సుబ్బరంగయ్య గార్ల పదవీ విరమణ కార్యక్రమాలలో అశోక్ రెడ్డి పాల్గొని పూలమాల శాలువాలు వేసి ఘనంగా సన్మానించి వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కొమరోలు మండల ఎంఈఓలు, ఉపాధ్యాయులు, పలువురు టీడీపీ నాయకులు ప్రముఖులు, పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:డా.మద్దాళి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. ఆదివారం చీమకుర్తి పట్టణంలోని ఎస్.కె.ఆర్.బధిరుల పాఠశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా.మద్దాళి మాధవరావు మాట్లాడుతూ సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారమన్నారు. భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలి అంటే ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటడటంతో పాటు, మొక్కల సంరక్షిస్తూ పెంపకాల బాధ్యతలను తీసుకోవాలన్నారు. ప్రజల మనుగడకు చెట్లు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. చెట్ల ఆవశ్యకత పట్ల విద్యార్థులకు అవగాహన పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. త్వరలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా షుమారు 10 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తల సూచనలు సలహాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.



బధిరుల పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అంజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ తమ పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించటం పట్ల డా.మద్దాళి మాధవరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఆర్.బధిరుల పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

- సిఐ హజరతయ్య

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రస్తుత ఇసుక అనుమతులు లేవు కానీ కొంతమంది ఇసుక అక్రమంగా నిర్వహించిన పట్టుబడిన ఆ పట్టుబడిన ట్రాక్టర్లను సిజె చేసి కోర్టుకు హాజరు పరుస్తామని సింగరాయకొండ సిఐ చావ హజరతయ్యా హెచ్చరించారు. ఆదివారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరాయకొండ సర్కిల్ పరిధిలో ఉన్న జరుగుమల్లి, టంగుటూరు, సింగరాయకొండ మండల పరిధిలో అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్ రోడ్డు ఎక్కితే ఆ పట్టుబడిన ట్రాక్టర్లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని సీఐ తెలిపారు. అయితే ఇసుక అక్రమంగా తరలించే వాళ్ళు అనుమతి వచ్చేంతవరకు ఇసుక జోలికి వెళ్ళకుంటే చాలా మంచిది చెప్పినట్టుగా వినండి ఇది మీకు మంచిది లేకపోతే ఒకసారి కేసు నమోదు అయితే జైలు శిక్ష తప్పదు అంటూ సీఐ హజరతయ్యా పేర్కొన్నారు. జరుగుమల్లి పాలేరు సమీపంలో ఉండటంలో కే.బిట్రగుంట జరుగుమల్లి చింతలపాలెం గ్రామాలలో ఇసుక అక్రమంగా తరలించిన రోడ్ ఎక్కిన చర్యలు కఠినంగా ఉంటాయి. ఎటువంటి రాజకీయం ప్రోత్సాహం వినే పరిస్థితి లేదు ఈపాటికి సింగరాయకొండ సర్కిల్ పరిధిలో తమ సిబ్బంది పగలు రాత్రి వీటిపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్టు సిఐ తెలిపారు. ఇటీవల చింతలపాలెం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక డ్రాక్టర్లను అక్కడున్న ఎస్ఐ యు పున్నారావు పడుకోవడం జరిగిందని పట్టుబడిన ఆ ఇసుక ట్రాక్టర్లకు ఒక్కొక్క ట్రాక్టర్‌కి రూ.10వేలు చొప్పున తొలిసారిగా జరిమానా విధించినట్టు ఆయన తెలిపారు. అదే ట్రాక్టర్ మరోసారి కాని పట్టుబడితే ఆ ట్రాక్టర్ కూడా సీజ్ చేస్తామంటూ సీఐ పేర్కొన్నారు. ఇసుక అనుమతి వచ్చేంతవరకు ఇసుక జోలికి ఎవరు వెళ్ళవద్దు కేసులు



నమోదు చేసుకోవద్దు అంటూ ఇసుక నిర్వాహకులకు సిఐ తెలిపారు.



## హాస్పటల్ కు వెళ్లి పింఛన్ పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పింఛన్ దారుడు మందా అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని రవితేజ చెస్ట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. సచివాలయ అధికారి బి.అంకమ్మరావు, గ్రామ తెదేపానేత ఐటిడిపి నియోజకవర్గ అద్యక్షుడు షేక్ కరిముల్లా ఆదివారం హాస్పిటల్ కు వెళ్లి మందా అంజయ్య కు 4000/-వేల రూపాయలు పింఛన్ అందజేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హాస్పటల్‌కు వెళ్లి పింఛన్ అందించిన సచివాలయ ఉద్యోగి అంకమరావును, ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ కరీముల్లా కు పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.




## 'చుండూరి' ప్రోత్సాహంతో 428వ రక్తదానం

అద్దంకి, మేజర్‌న్యూస్: చుండూరి మురళి సుధాకర్ రావు ప్రోత్సాహంతో 426 వ,427వ,428వ రక్తదానాలు ఆదివారం జరిగాయి.వారి మిత్రులైన శివారెడ్డి,చెన్నుపల్లి వాసు, స్టిక్కరింగ్ ప్రసన్న రోగికి అవసరమైన రక్తాన్ని దానం చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ముద్దన విష్ణు ప్రసాద్ బైపాస్ సర్జరీ నిమిత్తం విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎ.బి.పాజిటివ్ రక్తం అత్యవసరమని డాక్టర్ సూచించగా, రోగి బంధువులు రోటరీ క్లబ్ కార్యదర్శి, బ్లడ్ డొనేషన్ చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు ని సంప్రదించారు. ఒకవైపు తుఫాన్ బీభత్సం వలన మంగళగిరి టోల్ గేట్ వద్ద వరదనీరు ముంచెత్తి రాక పోకలు బందైనా మురళీసుధాకరరావు, రక్తదానం చేస్తున్న మిత్రులు ప్రయాణిస్తున్న కారును టోల్ గేటు వద్ద వదలి, జోరున వర్షంలో కాలినడకన రెండు కి.మీ నడిచి, బస్సులో విజయవాడ మణిపాల్ ఆసుపత్రికి చేరి రక్తదానం చేశారు.అననుకూల పరిస్థితులలో సైతం రక్తదానం చేసిన శివారెడ్డి, చెన్నుపల్లి వాసు, స్టిక్కరింగ్ ప్రసన్న లను, వారిని ప్రోత్సహించిన మురళీ సుధాకరరావును రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ బాధ్యులు అభినందించారు.



## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు తదితర పుస్తకాలు చదవడం జరిగింది.అలాగే శాఖ గ్రంథాలయానికి అనుబంధంగా ఉన్న చాకిచర్ల డిపాజిట్ సెంటర్‌లో కూడా చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు.

## కిడ్నీ బాధిత కుటుంబ సభ్యులకు నూతన పింఛన్ పంపిణీ



మార్టూరు, మేజర్ న్యూస్:కిడ్నీ బాధిత కుటుంబ సభ్యులకు మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్ సచివాలయ అధికారి పాలపర్తి నాగరాజు కిడ్నీ శాస్త్ర చికిత్స చేయించుకున్న హుస్సేన్‌కు నూతన పెన్షన్ రూ.10వేలు అందజేశారు. శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు కిడ్నీ పాడై డయాలసిస్ చేయించుకుంటూ మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్లో హుస్సేన్ తల్లి తన కిడ్నీని కొడుకుకు ఇవ్వడంతో శాస్త్ర చికిత్స చేయించుకొని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వ్యక్తికి తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ రజాక్, మార్టూరు తెదేపా పట్టణ ఉపాధ్యక్షులు సెల్ సుభాని ద్వారా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న హుస్సేన్ కు, తల్లి మహబు, హుస్సేన్ అమ్మమ్మ మహబూబ్బి, ముగ్గురికి హాస్పటల్లో పెన్షన్ పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న హుస్సేన్ కుటుంబానికి డయాలసిస్ చేయించుకుంటున్న హుస్సేన్‌కు నూతన పెన్షన్ మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావుకు హుస్సేన్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## రహదారులు ఆక్రమిస్తే చర్యలు: ఎస్సై శ్రీకాంత్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: బస్టాండ్ సెంటర్లో రహదారులను ఆక్రమించి వ్యాపారులు సాగిస్తున్న వారిపై చర్యలు తప్పవని నాగులప్పలపాడు ఎస్సై బి.శ్రీకాంత్ తెలిపారు ప్రమాదాలు నివారణలో భాగంగా నాలుగు రోడ్లు బస్టాండ్ సెంటర్లో రహదారులపై వాహనాలు ఆటోలు చిరు వ్యాపారులు రహదారిపై అడ్డంగా తెలపడం వల్ల తరచూ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని వాటి వల్ల ప్రాణ నష్టంతోపాటు ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయని అలా జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రహదారులపై వాహనాలు నిలుపుదల చేయడం వ్యాపారాలు సాగించడం చట్టరీత్యా నేరమని వారిపై చర్యలు తప్పు అని సున్నితంగా మందలించారు. గ్రామస్తులు ఎస్సై చేసిన మంచి పనికి అభినందనలు తెలుపుతున్నారు.






## సాయిబాబా మందిరంలో చోరీ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బ్రాహ్మణ నిడమానూరు గ్రామంలో ఉన్న శిరిడి సాయిబాబా మందిరంలో శనివారం రాత్రి దొంగలు పడ్డారు. సుమారు రెండు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు ద్వారం తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి స్వామివారి సింహాసనాన్ని తీసుకొని వెళ్లారు. అక్కడే ఉన్న మకర తోరణం గొడుగు ఇతర వెండి వస్తువులను తాకలేదు. సుమారు 18 కేజీల వెండి దొంగిలించినట్టు సాయిబాబా మందిర నిర్వాహకులు తెలియజేస్తున్నారు. దొంగలు కారులో వచ్చి వెళ్లినట్టు గుర్తులు కనిపిస్తున్నట్టు పోలీసులు తెలియజేశారు. దొంగలు ఆన్లైన్ లోకి ప్రవేశించిన తర్వాత వారు ఒక గడ్డపారను వదిలిపెట్టి వెళ్లారు సీసీ కెమెరా ఫుటేజ్ బాక్సులు కూడా వైర్లు కత్తిరించి దొంగలు తమ వెంట తీసుకు వెళ్లినట్టు ఆధారాలు కనబడుతున్నాయి. నాగులప్పలపాడు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు, సిఐ శ్రీకాంత్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు. ఎస్పీ ఆదేశాల మేర దొంగలను వెంటనే పట్టుకోవాలని సంబంధిత పోలీసు సిబ్బందిని ఎస్పీ ఆదేశించాడు.

## భారీ వర్షాలతో నీటి కుంటలుగా గణపవరం రహదారులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలంలో గత రెండు రోజులుగా కురిసిన తుఫాను వర్షానికి గణపవరంలోని పంట పొలాలకు వెళ్లే ప్రధాన రహదారులన్నీ నీటి కుంటలుగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి బోరు బావులవిద్యుత్ ట్రాన్స్ఫర్మర్ కూడా ది మ్మ మీద నుండి పడిపోయింది. దీంతో విద్యుత్తు లైను తీగలు తెగి పడిపోయాయి. ఈ విద్యుత్ ట్రాన్స్ఫరం ద్వారా మరికొన్ని విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లకు జంపర్ లైన్ కనెక్షన్లు కట్ అయిపోయాయి. అదేవిధంగా గ్రామంలోని ప్రధాన రహదారి సీసీ రోడ్డు గత ప్రభుత్వంలో నిర్మాణం చేయవలసి ఉండగా ఐదు సంవత్సరాలు గడిచిన కాంట్రాక్టర్ ద్వారా ఆ ప్రభుత్వం నిర్మాణం చేయించక పోవడంతో విద్యుత్ సబ్స్టేషన్ నుండి గ్రామంలోని ప్రధాన రహదారి ప్రభుత్వ గురుకుల బాలుర పాఠశాల వరకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి గ్రామ ప్రజలు తీవ్ర అసౌకర్యానికిగురై ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అయినా స్పందించి గణపవరం రహదారులు మరమ్మతు చేపట్టి గ్రామ ప్రజలకు తగిన సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత మండల అధికారులకు నాయకులకు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని కరేడు ర్యాంపు 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మృతుడి వయస్సు సుమారు 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని, నెల్లూరు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. చనిపోయిన వ్యక్తి పూర్తి వివరాలు తెలియ రాలేదు. స్థానిక ఎస్ఐ కె.అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించిన సర్పంచ్ ఖాదరబీబుజ్జి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం కోవిలంపాడు గ్రామాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈదరగాలులకు విద్యుత్ అంతరాయం ఏర్పడి తాగునీటి సమస్య, ఇతర సమస్యలను సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో ఆదివారం విద్యుత్ సిబ్బంది సర్పంచ్, గ్రామస్థులతో కలిసి విద్యుత్ సమస్యను పరిశీలించి కరెంటు స్తంభాలకు అడ్డంగా ఉన్న చెట్లు దెబ్బతిన్న కరెంటు వైర్లు ఇతర మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరా చేసి ప్రజల సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సకాలంలో పరిష్కరించినందుకు సర్పంచ్, విద్యుత్ సిబ్బందికి గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖాదరబీబుజ్జి, మండల విద్యుత్ ఎఇ కె.మోహనరెడ్డి, విద్యుత్ సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

# పిల్లలు, మహిళలపై అఘాయిత్యాలు, దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

## - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ -




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో పిల్లలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, దాడులు కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. ఈ చర్యల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా పోలీస్ అధికారులు ప్రతిరోజు కళాశాలు, పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై, ఫోక్సో చట్టాల గురించి, సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా గ్రామీణ, పట్టణ ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదు కాబడిన మహిళలుపై జరిగే నేరాలు, పోక్సో కేసులపై ప్రత్యేకించి ప్రతిరోజు మానిటరింగ్ చేస్తూ కేసులు స్థితిగతులను అడిగి తెలుసుకుంటూ పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు పలు సూచనలు మరియు సలహాలను తెలియజేశారు. ఫలితంగా కురిచేడు ఫోక్సో కేసులో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. సరైన సాక్ష్యాధారాలతో నిందితుడిపై పలు సెక్షన్‌ల క్రింద నేర నిరూపణ కావడంతో నిందితుడుకి జీవిత ఖైదు శిక్ష రూ.50,000 జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటువంటి నేరానికి పాల్పడే వారికి ఈ శిక్ష గుణపాఠమని, జిల్లాలో చిన్న పిల్లలు మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలకు పాల్పడే వారు ఎట్టి పరిస్థితుల్లో చట్టం నుండి తప్పించుకునే వీలులేకుండా కోర్ట్‌లో పటిష్టమైన ట్రయిల్ మానిటరింగ్ ద్వారా నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా మహిళలు, బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడ్డా ఆ సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీస్‌లకు, డయల్ 112/100 ఫోన్ చేసి సమాచారమందిస్తే తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# ముందస్తుగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఒంగోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముందస్తు జన్మదిన సంబరాలు మొదలై య్యాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనతో జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఆదివారం గద్దలగుంటలో నెహ్రూ బొమ్మ వద్ద ఒంగోలు నగర కార్యదర్శి మనోజ్ రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన జెండా ఆవిష్కరించారు. అనంతరం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా నగరంలో షేక్ రియాజ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. మెడికల్ క్యాంప్, బ్లడ్ క్యాంప్, అన్న దానం ఏర్పాటు

### ఒంగోలులో జనసైనికుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

### గద్దలగుంటలో మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల, షేక్ రియాజ్



చేయడం వలన పేదలకు కొంత మేలు చేసిన వారిమి అవుతామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా జరగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. షేక్ రియాజ్ మాట్లాడుతూ మా అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజుని జిల్లావ్యాప్తంగా ఘనంగా జనసైనికులు జరుపుకుంటున్నారన్నారు. ఆయన బాటలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, ఒంగోలు నగర తెలుగుదేశం సీనియర్ నాయకులు బండారు మదన్, చిట్టెం సుదేశ్, పాల బుజ్జి, పోతంశెట్టి దుర్గ, దండే బాచి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్‌రావు ఉద్యోగ విరమణలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ శనివారం ఒంగోలులో పర్యటించారు. ముందుగా నగరంలోని ఎంఎస్ ఫంక్షన్ హాల్లో కెవి ప్రసాద్‌రావు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నగరంలోని 10వ డివిజన్ కొత్తపట్నం రోడ్డులో ఎన్. చంద్రమోహన్‌రెడ్డి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. ముందుగా దామచర్లకు నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.




# నేడు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్ళకు సెలవు

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం జిల్లాలోని అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, రెసిడెన్షియల్ స్కూళ్ళకు కళాశాలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదివారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించగలరు.

# పరాంకుశం మరుత్ కుమార్ ఆత్రేయకి డాక్టరేట్ ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మండలం చిలకపాడు గ్రామానికి చెందిన స్కూల్ అసిస్టెంట్(తెలుగు) పరాంకుశం మరుత్ కుమార్ ఆత్రేయకి డాక్టరేట్ లభించింది. 31.08.2024 శనివారం ఉదయం తమిళనాడులోని హోసూరులో జరిగిన కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చి యూనివర్శిటీ ప్రతినిధులు ఆయనకు గౌరవడాక్టరేట్ అందజేశారు. వీరి సమాజ సేవకు గౌరవ డాక్టరేట్ లభించింది. ఆత్రేయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలకపాడు నందు తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేయుచున్నారు. 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అనేకమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పటమే కాకుండా, పలు సేవాకార్యక్రమాల లో విరివిగా పాల్గొన్నారు. అనేక అవధానాలలో పృచ్ఛకులుగా సాహిత్య సేవ చేసిరి, అనేక మందికి యోగాసనాల్లో శిక్షణ ఇచ్చాచారు. విద్యార్థులచే మొక్కలు నాటించుట, కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలను చైతన్య పరచుట, ఎన్నో సాహిత్య సమావేశాలను,సభలను ముందుండి నిర్వహించుట మొదలైన కార్యక్రమాల లో వీరిప్రతిభ అమోఘం. వీరి సమాజ సేవను గుర్తించి పి.ఆర్.టి. యు టీచర్స్ యూనియన్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వ్యాఖ్యాతగా కూడా పనిచేసిన వీరికి డాక్టరేట్ ప్రదానం చేశారు.






# నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి: సీపీఐ జిల్లా కార్యదర్శి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నిత్యవసర వస్తువుల ధరలు పెంపుకు వ్యతిరేకంగా సమరానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. ఆదివారం సిపిఐ ఒంగోలు నగర సమితి స్థానిక మల్లయ్య లింగం భవనంలో సీనియర్ నాయకులు ఎస్డి సర్దార్ అధ్యక్షతన సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత రెండుసార్లు అనేక తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పొరేట్ బహుళ జాత సంస్థలకు కట్టబెట్టడానికి పూనుకుందని, కార్మిక చట్టాలు, రైతు చట్టాలు వివిధ అనేక ప్రజావ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిందని దుయ్యబట్టారు. మూడవసారి అధికారం లోకి వచ్చిన



బిజెపి ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని, ప్రజా పంపిణీ సక్రమంగా అమలు చేస్తానని అనేక అబద్ధపు హామీలు ఇచ్చి నెరవేర్చక పోగా 2014 గద్దెనెక్కినప్పుడు వంట గ్యాస్ సిలిండర్ ధర 400 ఉండగా నేడు రూ.950కి చేరిందని నిత్యవసర వస్తువులు ధరలు దాదాపు 200 శాతం పెరిగాయి అన్నారు. ఈనెల 3 ,4, 5 తేదీలలో విజయవాడలో జరుగు యువజన శిక్షణా తరగతులకు యువకార్యకర్తలు హాజరు కావాలని, ఒంగోలులో అమరవీరుల స్థూపం నిర్మించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు కారు మూడీ నాగేశ్వరరావు, బోడపాటి సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఉస్తర్ల నరసింహ, సిహెచ్ వెంకటేశ్వర్లు, బొడ్డపాటి సుబ్బారావు, ఎస్.కె.రవూఫ్, కల్లూరు లక్ష్మయ్య, బూదూరి హరికృష్ణ, కైలా అజయ్, సున్నం రవిచంద్ర, పివి కృష్ణ రావు, సూదనగుంట శ్రీనివాసరావు, పాటిబండ్ల సిద్ధయ్య, సుధాకర్, సుందరం సయ్యద్ సలార్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పొలాలను పరిశీలించిన మహిళ అధ్యక్షురాలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన పంట పొలాలు నీట మునగటం దురదృష్టకరం అని డాక్టర్ గ్లోరి యానెట్ సోపాటి రైతులతో కలిసి నీట మునిగిన పొలాలను మురుగు కాలువను పరిశీలించుట జరిగింది.గతంలో ఇంతటి వర్షపాతం ఎప్పుడూ నమోదు కాలేదని, వరి నాట్లు వేసిన పొలాలు చూస్తుంటే మనసు కలిసి వేసిందని ఈ విషయం స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందిఅని అన్నారు.దీనిపై స్థానిక శాసనసభ్యులు నరేంద్ర వర్మ స్పందిస్తూ నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం అయినది అని డాక్టర్ గ్లోరి యానెట్ సోపాటి పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తెలియజేయడమైనది. రైతులకు తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు రైతు పక్షాన ఉంటుందని నష్టపోయిన ప్రతి ఒక్క రైతుని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ తరపున రైతులకు తెలియజేశారు.

## వర్షపు నీరును క్రేను సహాయముతో నీటిని బయటకు మళ్లింపు



పిల్లవానిపాలెం, మేజర్‌న్యూస్: అల్పపీడన ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి పిట్టలవానిపాలెం మండలం చం దోలు గ్రామంలోని నవాబు మన్యంలో గల సుమారు 150 ఎకరాల వరి పంట పొలాలు పూర్తిగా నీట ముని గాయి. విషయం తెలుసుకున్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు మండల టీడీపీ కన్వీనర్ అఫ్జల్ దగ్గరుండి క్రేన్ సహాయంతో గండి కొట్టి చ్చి పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని బయటకు మళ్ళిం చారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలను అప్రమత్తం చేయాలి: ఆర్డీవో సుబ్బారెడ్డి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: గత రెండు రోజుల నుంచి కురుస్తున్నటువంటి వర్షాలపై ఆదివారం ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి జి.సుబ్బారెడ్డి స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన లోతట్టు ప్రాంతాలతో పాటు గ్రామ శివారు ప్రాంతాలు, కాలనీలలో, వాగులలో నీరు చేరి ఉన్నందున రెవిన్యూ అధికారులకు సెలవులు రద్దుచేసి, గ్రామ రెవెన్యూ అధికారులు వారి పరిధిలో ఉన్న గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి జి.సుబ్బారెడ్డి, మద్దిపాడు తాహసిల్దార్ కార్యాలయం సందర్శించి తాహసిల్దార్ సుజన్ కుమార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులతో మీటింగు ఏర్పాటు చేసి వారి గ్రామాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుజన్ కుమార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది అన్ని గ్రామాల గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేయాలి: ఏపిటిఎఫ్ డిమాండ్

కనిగిరి, మేజర్‌న్యూస్: ఉద్యోగుల నుండి నెలవారి ఎలాంటి చందా వసూలు చేయని పాత పెన్షన్ విధానమే తమ లక్ష్యమని, ప్రభుత్వం వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా కనిగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీ ఉద్యోగస్తులకు చీకటి రోజు అని, అందుకే ఒకటవ తేదీని సిపిఎస్ వ్యతిరేక దినంగా పాటిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టనున్న యుపిఎస్ విధానాన్ని కూడా ఉపసంహరించుకోవాలని ఆయన తెలియజేశారు. కనిగిరి ఏపిటిఎఫ్ అధ్యక్షులు ఏ.హజరత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు పాత పెన్షన్ కోసం మాత్రమే ఎదురుచూస్తున్నారని తెలిపారు. కనిగిరి జోన్ నాయకులు ఒంగోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగి హక్కు అని, దానిని తీసివేయడం దారుణ మైన చర్య అని తెలిపారు. సియస్‌పురం మండల శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, హెచ్ఎంపాడు ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు, జోన్ నాయకులు పి.మాలకొండయ్యలు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉద్యోగులకు పెన్షన్ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిపియస్ రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కనిగిరి జోన్ లోని 6 మండలాల నాయకులు దండే శ్రీనివాసులు, సిహెచ్ సునీత దేవి, ఏ.సంజీవ రాణి, ఏ.మాధవి, పి.అరుణ, రెహానా, సయ్యద్ రుక్సానా, కడలి సుజాత, సల్మా, రంజాన్ బి, దానమ్మ, ఎలిజబెత్, ఇండ్ల ప్రసాద్, కెవి భాస్కర్ రెడ్డి, కె.రామమోహన్, కెవి సుబ్బయ్య, యన్.రమేష్ బాబు, షేక్ హుస్సేన్, బి.చిన్న నారాయణ, యం.రాములు, జి.ప్రభాకర్, యం.రామారావు, శశి, డి.సుబ్బరాయుడు, జి.వేంకటేశ్వర్లు, కె.రామ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.

# సమిష్టి కృషితో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదాం

టంగుటూరు, మేజర్‌న్యూస్: పోలీస్ సిబ్బంది సమిష్టి కృషితో టంగుటూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని సింగరాయకొండ సిఐ హజరత్తయ్య పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఉదయం పోలీస్ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరు పోలీస్ స్టేషన్ లో పనిచేసే ప్రతి ఒక్కరు తమ విధులు పట్ల బాధ్యత కలిగి సేవ భావంతో ప్రజలకు పని చేయాలని తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని మండలంలో శాంతి భద్రతల కాపాడాలని తెలిపారు. టంగుటూరు ప్రధాన రహదారులలో నిత్యం ప్రజలతో రద్దీ ఉండే ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య రాకుండా చూసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదు దారితో స్నేహభావం కలిగి ఉండాలని తెలిపారు. రానున్న వినాయక చవితి పర్వదినాన పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల



లో భక్తులు ఏర్పాటు చేసుకునే గణనాథుని విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ముందుగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన వాగులు, లోతట్టు ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిఐ హజరత్తయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు వేదవరీలో తీసుకోవలసిన జాగ్రత్తలు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో గత రెండు మూడు రోజుల నుంచి అధిక వర్షాలు కురుస్తున్నాయి మరో రెండు రోజులు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలో వేసిన వేదవరిలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఏరువాక కేంద్రం బాపట్లకు కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ బాల మురళీధర్ నాయక్ వివరించారు. వెదవరి ఎత్తుకొని మొలక రాణి పొలాల్లో నిల్వ ఉన్న నీటిని బయట పంపించిన ట్లయితే మొలకలు రావటానికి అవకాశం ఉంది. వేదవరి విత్తనం 10 నుంచి 30 రోజులైనా పొలాల్లో నిల్వ నీటిని తీసివేయాలి వర్షాలు తగ్గిన తర్వాత ఎకరానికి ఒక బస్తా డి ఏ పి 25 కిలోల యూరియా మరియు20 కిలోల మ్యూ రేట్ ఆఫ్ పొటాష్ ఏరువులను వేసుకోవాలి. వర్షాలు తగ్గిన తర్వాత వేదవరి విత్తనం 15 నుంచి 20 రోజులైనా పొలాల్లో 100 మిల్లీల బిస్పై రిటాక్ సోడి యం 10 శాతం ఎస్ ఎల్ లేదా ట్రైయా ఫామన్ ఇదాక్సీ సల్ఫ్యూరన్ 30% మందును 90 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి ఒక



ఎకరానికి పొలంలో కలుపు నివారణకు పిచికారి చేసుకోవాలి. వర్షాలు తగ్గిన తర్వాత గోదావరి విత్తిన 25 రోజుల నుంచి 30 రోజుల మధ్యలో 8 గ్రాములు మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్ క్లోరిమురూన్ మందును ఎనిమిది గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి కలుపు నివారణకు పిచికారీ చేయాలి అన్నారు. నీటిలో మునిగిన వరి పంట పొలా లను సిబ్బందితో కలిసి పంట పొలా లను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు తెలియజేశారు.

## విద్యుత్ ఘాతంతో మహిళ మృతి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: విద్యుత్ ఘాతానికి గురై మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గుళ్ళాపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం గుళ్ళాపల్లి మాజీ



సర్పంచ్ వీరగంధం రఘురామయ్య తల్లి వీరగంధం అంజమ్మ ఇంటి నీటి బోరు మోటారు స్విచ్ ఆన్ చేయ డానికి వెళ్లి అక్కడికక్కడే మరణించింది. ఆమె మృతికి గ్రామస్తులు, పలువురు నాయకులు సంతాపం తెలియజేశారు.

## 100 మందికి ఉచిత బీపీ షుగర్ వైద్య శిబిరం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో పేరలి నరసయ్య చారిటబుల్ ,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ షుగర్ వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరం లో ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు పాల్గొని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను అందజేశారు. శిబిరంకు వచ్చిన వారందరికీ నారాయణ సేవ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పెనుమెత్స బాపిరాజు ,ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు, జిడుగు వెంకటేశ్వర్లు ,సనకా శ్రీనివాసరావు,పానుగంటి సురేష్ బాబు, బుర్ల బుల్లియ్య, తును గుంట్ల లలిత బాబు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: హిందు సాంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ శ్రీనివాసుల శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం వాసవి ఆర్య వైశ్య కల్యాణ మండపంలో సమరసత జిల్లా సమావేశం ఆదివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాపట్ల సంయో జక్ శ్రీనివాసుల శ్రీనివాసరావు మాట్లాడా రు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా పరియోజన ప్రముక్ పడమట వెంకటేశ్వ రావు ,దేవాలయ ప్రముక్ పొన్నపల్లి సత్యనారాయణ, మండల కన్వీనర్ నందిపాటి శివ నాగమల్లేశ్వ రావు, పానుగంటి సురేష్ బాబు,ఉప్పే నరసింహారావు ,మొదడుగు సూరిబాబు, ధర్మ ప్రచారక్ లు జంజనం హేమ శంకర రావు, చింతల మురళీకృష్ణ, అక్కల సుబ్బారెడ్డి ,దండుప్రోలు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## మాంస విక్రయదారులకు, వాహనదారులకు ఎస్సై సూచనలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ వినాయకపురం కొత్త కాలవ దగ్గర వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. చేపల వ్యాపారులు, చికెన్ షాపులు, కూరగాయల అమ్మేవాళ్ళకు ట్రాఫిక్ సమస్య అనేది లేకుండా చూడాలని వీలైనంత రోడ్డుకు అడ్డు లేకుండా వ్యాపారాలు జరుపుకోవాలని చూపించారు. కొనుగోలుకై వచ్చిన వాహనదారులు వాహనాల అడ్డు లేకుండా చూసుకోవాలని, అప్పుడే ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందని, ఎవరైనా వాహనదారులు పరిధి దాటి చట్ట విరుద్ధంగా వాహనములు నడిరోడ్డు మీద ఆపినచో, వారికి ఫైన్ విధించడం జరిగిందని హెచ్చరించారు. చీరాల నుండి ఒంగోలు పోవచ్చు వాహనాలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా షాపులు వాళ్లే జాగ్రత్తతీసుకోవాల్సిందిగా వారికి వివరించి చెప్పడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా ఎస్సై వెంకటేశ్వర్లుతోపాటు శ్రీనివాస రావు, బలరాం శివకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## యూరప్‌లో హసనబాదు యువకుడు మృతి - స్వస్థలానికి మృతదేహం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని హసనబాదు గ్రామ నివాసి గత నెలలో యూరప్‌లోని ఆర్మేనియాలో మృతి చెందిన పెద్ద దోర్నాల (మం) హసనాబాద్ గ్రామానికి చెందిన ఒంటేరు శివన్నారాయణ మృతదేహం సొంత గ్రామానికి చేరుకుంది. చెన్నై నుండి ప్రత్యేక అంబులెన్సులో ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు గ్రామానికి చేరుకుంది. శివన్నారాయణ మృతదేహం హసానాబాద్ గ్రామం చేరగానే బంధువులు గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అసనాబాద్ గ్రామంలో బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఎర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నారా లోకేష్‌తో మాట్లాడి ప్రభుత్వం తరుపున మృతదేహం తీసుకోచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. శివ నారాయణ పార్థివ దేహానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. శివన్నారాయణ బంధువులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు, ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏరువ మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన పార్టీ మండల కన్వీనర్ కేతి మురళి, ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, చంటి షేక్ మాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొలాలను పరిశీలించిన ఏఓ కాశీ విశ్వనాథ్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ కొత్తపేట బాబాయి పాలెం పందిళ్ళపల్లి గ్రామ రైతులకు సూచిస్తూ, వరి పొలంలో నీటి శాతం ఎక్కువగా ఉన్నప్పుడు ఆ నీటిని తీసివేసి 30 కిలోల యూరియాం 15 కిలోల ఎంఓపి అదనంగా(బూస్టర్ డోస్) వేసుకో వాలన్నారు. అలాగే ప్రత్తిపొలంలో నీటిని తీసివేసి అంతర కృషి చేసి పొలం ఆరేలా చూడాలని తగు సలహాలు, సూచనలు తెలియచేశారు.

# ముంపు ప్రాంత వాసులను పునరావస కేంద్రాలకు తరలింపు







రేపల్లే, మేజర్‌న్యూస్: కృష్ణా నదికి వరద ప్రభావం ఎక్కువ అవడంతో రేపల్లె మండలం పెనుమూడి పం చాయతీ పరిధిలో గల పల్లెపాలెం వాసులను ప్రభు త్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలిం చారు గత రెండు రోజుల నుంచి ఎడతెరిపికొండ కులు స్తున్న వర్షాలకు గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బం దు లకు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ అధికారులు ప్రత్యేకమైన చొరవతో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలుగ కుడా రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు అందులో భాగంగానే రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి గ్రామంలో ప్రజలకు అందు బాటులో ఉంటూ ముంపు ప్రాంత వాసులను దగ్గరుండి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు అయితే రైతన్నలు మాత్రం వేసిన నాట్లు పాడైపోతాయని చాలా నష్టం వాటిల్లుతుంది కనుక ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## పాత పెన్షన్ విధానమే కొనసాగించాలి




రేపల్లే, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపీఎస్ విధానం వలన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతుందని అందువలన గతంలో ఉన్న పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ రేపల్లె లో ఆదివారం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి పురవీధులలలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మహిళా ప్రతినిధులు యుపిఎస్ వద్దు సిపిఎస్ ముద్దు అంటూ నినాదాలు అంటూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు సెప్టెంబర్ 1 ఉద్యోగుల జీవితాల్లో చీకటి రోజులని బాపట్ల జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సోషలిజం అన్నారు దశాబ్ద కాలంగా అమలు జరుగుతున్న పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తేలప్రోలు శ్రీనివాసరావు అన్నారు పట్నంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలోవై నేతాం జనేయ ప్రసాద్,ఎం సి హెచ్ రాజారత్నం,జొన్నలగడ్డ సుబ్బా రావు, దోవా రవి,తాతా శ్రీనివాసరావు వెంకటరత్నం, సత్యనా రాయణ రాంబాబు కృష్ణవేణి కిరణ్మయి, మల్లికార్జున్, హరిప్రసాద్ రేపల్లె నగరం చెరుకుపల్లి నిజాంపట్నం భట్టిప్రోలు కొల్లూరు రేపల్లె మండల పట్టణ ఉపాధ్యా యులు ఏపీటీఎఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనివాసులకు యాదవ ఉద్యోగుల సంఘం సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ముత్తుముల భాస్కర్ రెడ్డి కల్యాణ మండపంలో ఉద్యోగ విరమణ పొందిన నంద్యాల శ్రీనివాసులను యాదవ ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## సీపీయస్, జీపీయస్, యుపిఎస్ రద్దు చేయాలి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఏ.పి.టీ.ఎఫ్ గిద్దలూరు శాఖ ఆధ్వర్యంలో సి.పి.ఎస్., జి.పిఎస్., యు.పి.ఎస్ రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆదివారం సి.పి.ఎస్ విద్రోహ దినంగా రాష్ట్ర ఏ.పి.టీ.ఎఫ్ పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు శాపంగా మారిన సి.పి.ఎస్ విధానం వెంటనే రద్దు చేసి ఓ.పి.ఎస్ అమలు చేయాలనీ, 2003 డి.ఎస్.సి వారికీ పాత పెన్షన్ అమలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ వై.శ్రీనివాసులు మాట్లాడుతూ 117 జీవో వెంటనే రద్దు చేసి పాఠశాల పరిరక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపిటీఎఫ్ అదనపు కార్యదర్శి ఎస్ హెచ్ కబీర్, జిల్లా ఏ.పి.టీ.ఎఫ్ ఉపాధ్యక్షుడు టీ.పాండు రంగ స్వామి, ఏ.పి.టీ.ఎఫ్ కార్యదర్శి జి.పాండు, జిల్లా ఏ.పి.టీ.ఎఫ్ కార్యనిర్వాహక సభ్యులు డి.వెంకటేశ్వర్లు, గిద్దలూరు ఏపిటీఎఫ్ అధ్యక్షులు బి. దేవసహాయం, గౌరవ అధ్యక్షులు ఎస్.ఖాదర్ వలి పాల్గొన్నారు.

## వర్షం ప్రభావం వల్ల నీట మునిగిన వరి పొలాలు ఆవేదనతో రైతులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో లోతట్టు ప్రాంతాలన్నీ నీటితో మునిగి వరదల ప్రవహిస్తున్నాయి. మండలంలోని వల్లపు ప్రాంతాలన్నీ నీటమునిగాయి రైతులు వేసిన పంటలు పాడైపోయి ఎందుకు పనికి రాకుండా పోతాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నిజాంపట్నం మండలం బావాజీ పాలెం పంచాయితీ పరిధిలో అదవుల గ్రామంలో రైతులు వేసిన ఖరీఫ్ట పలు వందల ఎకరాలు నిట మునిగి చెరువులలో తలపిస్తున్నాయి వేలకు వేలు ఖర్చు చేసి వ్యవసాయం చేశామని ఈ వర్షంతో పంటలు మునిగి పాడైపోయాయని రైతులు ఆవేదన రక్షిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పరిశీలించి రైతులకు న్యాయం చేయాల ని వారు ఆరోపిస్తున్నారు. తీరాన్నిదాటిన వాయుగుండం: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీరాన్ని దాటినప్పటికీ నిజాంపట్నం హార్బర్ లోని మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతూనే ఉందని పోర్టు కన్జర్వేటర్ మోకా రామారావు ఆదివారం తెలిపారు. పై అధికారుల నుండి ఆదేశాలు వచ్చేవరకు మత్స్యకారులు ఎవరు సముద్రంలోనికి వేటకు వెళ్ళరాదని ఆయన హెచ్చరించారు.

## వర్షం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బీసీ సం క్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్ రావు బంగాళాఖాతంలో పడిన వాయు గుం డం ప్రభావంతో కురిసిన అతి భారీ వర్షాల కారణంగా పంట పొలాలు తీవ్రంగా దెబ్బ తిని అన్నదాతలు ఆర్థికంగా చితికి పోతు న్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షులు కేసన శంకర్రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవ స్థ సక్రమంగా లేకపోవడం వల్ల వరి పొలాల్లోని నీరు బయ టకు వెళ్లకుండావరినట్లు మునిగిపో యాయ న్నారు. వ్యవసా య సీజన్ కు ముందేడ్రైనేజీలను సక్రమం గామరమ్మతులు చేసినట్ల యితే ఇంతటి దుస్థితి ఏర్పడేది కాదన్నారు. అన్నదాతకు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలిందని, ప్రకృతి విలయ తాండవం కారణంగా రైతన్న ప్రతిసారి దెబ్బతిం టూనే ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రెండు రోజులు ముందు దాకా సాగునీరు అందక వేలది రూపా యలు వెచ్చించి డీజిల్ ఇంజన్ల సహాయంతో వరిన ట్లు వేసుకున్న రైతులు భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. స్థానిక మంత్రి అన గాని సత్యప్రసాద్ ముంపుకు గురైన వరి నాట్లను పరిశీలించాలని, ప్రభుత్వం ద్వారా రైతులను ఆదు కునే విధంగా సహాయ సహకారాలు అందించాలని కేశన విజ్ఞప్తి చేశారు. 60 శాతం పైచిలుకు వరి నాట్లు పూర్త యినాయిని, ఇంకా 40% నారు మళ్ళు దశలోనే ఉన్నాయ న్నారు. నాలుగు రోజుల నుంచి నీరు నిలువ ఉంటే నారు మల్లు పూర్తిగా కుళ్లిపోతాయని, వరి నాట్లు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బతిం టాయన్నారు. రైతులకు వెంటనే సహాయ సహకా రాలు అందించి, సబ్సిడీపై ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా బాలకృష్ణ సినీ అర్ధ శతాబ్ది వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా బాలకృష్ణ అభిమాన సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎల్వీఆర్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులువురు మాట్లాడుతూ సినీ, రాజకీయ, సేవా రంగాల్లో బాలకృష్ణ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సినీ రంగంలో మరెన్నో అద్భుతమైన పాత్రలను పోషించి బాలకృష్ణ చరిత్రలో నిలిచిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడిపి యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, నాయకులు రోషన్ సంధాని, ఐవి నారాయణ, షేక్ మస్తాన్ వలి, చింతలపూడి తిరుపాలు, అచ్చాల రవి, షేక్ షరీఫ్, శ్యామల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

## త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి - గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలి

### టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పుర పాలక సంఘాల్లో, గ్రామాల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని, తాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, రెవెన్యూ, పంచాయతీరాజ్, పురపాలక, విద్యుత్తు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ తదితర శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పారిశుద్ధ్య ఏర్పాట్లు వైద్యఆరోగ్యచర్యలు తదితర ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలు గ్రామాల్లో పారిశుద్ధ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా ఎక్కడ త్రాగునీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, పురపాలక సంఘాల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అవసరమైన మేరకు మెడికల్ క్యాంపులు నిర్వహించడంతో పాటు ఫీవర్ సర్వే చేపట్టాలని, అలాగే అవసరమైన మందులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా తీసుకోవాలని జిల్లా కలెక్టరు, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సైడ్ డ్రెయిన్స్, మురికి కాలువలలో పూడికతీత పనులు యుద్ధ పాతిపదికన చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా వాగులు పొంగి రోడ్లపై ప్రవహిస్తుంటే అక్కడ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. రానున్న రెండు రోజుల్లో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుద్ధ్య ఏర్పాట్లుతో పాటు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు

# కాలువపై వంతెన ఏర్పాటుతో మునిగిన పొలాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: తుంగభద్ర ప్రధాన కాలువపై వంతెనను నిర్మాణం చేయడం వల్ల పొలాలు ముంపునకు గురి అయ్యాయని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు తెలిపారు. కర్లపాలెం మండలంలో ముంపునకు గురైన పొలాల ను ఆదివారం నాయకులు, కార్యకర్తలతో కలసి పరిశీలిం చారు. సమస్యను గుర్తించడమే పాటు ఆ సమస్యకు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బాపట్ల నాగరాజు కాలువ నుండి నిజాంపట్నం, తుం గభద్ర వెళ్ళు ప్రధాన కాలువ నం దు కొందరు ఓ వంతెన ఏర్పాటు చేశారని,ఆ వంతెన ఏర్పాటు చేయడం వలన వరద నీరు సముద్రంలోకి వెళ్లకుండా పంట పొలాల లోనే నీరు అధికంగా నిలవడం జరుగుతుంద నన్నారు. సంబంధిత అధికారులు ఆ వంతెనను వెంటనే నిర్మూలి స్తే పంట పొలాల్లో ఉన్న నీరు మొత్తం సముద్రం లోకి వెళ్లే అవకాశం ఉంటుందని నరేంద్ర వర్మరాజు వివరిం చారు. వేల ఎకరాల పంట భూమి మరోసారి నీటితో నింద కూ డదంటే వెంటనే ఆ వంతలను నిర్మూలించి యధా విధిగా కాలవ పారేలా చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ను స్వ యంగా ఆ వంతెన వద్దకు తీసుకు వచ్చి ఆ వంతెన వల్ల ఎన్ని వేల ఎకరాలు మునిగిపోతు న్నాయో వివరి స్తామని వేగే శన నరేంద్రవర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు ఏపూ రి భూపతిరావు, నక్కల వెంకట స్వామి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, పిట్ల వసంతరెడ్డి, షేక్ బాజి, మాడా శ్రీనివాసరావు మంతెన వెంకటరామరాజు, నక్కల శేషాద్రి, పఠాన్ అహ్మద్ బాష, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో జిల్లా పోలీసు కార్యాలయంలో ఉద్యోగి మృతి

### - ఘన నివాళులర్పించిన ఎస్పీ ఏఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న కామేపల్లి హరికృష్ణ (52) శనివారం రాత్రి 11 గంటల సమయంలో గుండెపోటుతో మరణించారు. అనంతరం హరికృష్ణ భౌతికఖాయాన్ని ఆదివారం ఒంగోలు, గాంధీనగర్ నాలుగవ లైన్‌లో తన గృహం వద్ద ఉంచగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, పోలీస్ అధికారులు పూలమాలతో నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తపరిచారు. మృతి చెందిన హరికృష్ణ కుటుంబాన్ని ఎస్పీ ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరణించిన హరికృష్ణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, అతని కుటుంబానికి పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎస్పీ అత్యవసర ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా ఎస్పీ వెంట ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామరెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## భారీ వర్షాలతో 'మీకోసం' రద్దు

### - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల దృష్ట్యా ఈనెల రెండవ తేదీ సోమవారం జిల్లా వ్యాప్తంగా 'మీకోసం' కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు, అర్జీలు ఇవ్వడానికి ప్రజలెవరూ ఒంగోలు కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆమె సూచించారు.

## విలేఖరులకు సభ్యత్వాలు నమోదు

పొదిలి, మేజర్‌న్యూస్ : మానవతా స్వచ్ఛంద సంస్థ పొదిలి శాఖ అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 13 మంది ప్రింట్ మీడియా విలేకరులకు ఆదివారం సభ్యత్వాలు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ మువ్వల పార్థసారధి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి,డైరెక్టర్ యర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి ,మల్లవరం వెంకట్రావు, విలేఖరుల తరపున పాత్రికేయులు బడే పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై ఎస్సైవేమన ఆధ్వర్యంలో దాడి

### 18 మంది పేకాట రాయుళ్ళు అరెస్టు

### రూ.57,850 లు నగదు స్వాధీనం

పొదిలి, మేజర్‌న్యూస్ : పొదిలి మార్కాపురం అడ్డరోడ్డులో పేకాట ఆడుతున్న శిబిరంపై ఎస్సై వివేమన ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో 18 మంది జూదరులను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.57,850 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వేమన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందితే దాడులు నిర్వహించి,జూదరుల పై కేసులు నమోదు చేస్థామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు.

## మత్స్యకారులకు అన్ని విధాలా అండగా ఉంటాం

### ఈపూరుపాలెం ఎస్ఐ శివకుమార్



చీరాల, మేజర్‌న్యూస్: మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రమాద సమయంలో సమాచారం అందించాలని ఈపూరుపాలెం ఎస్సై శివకుమార్ అన్నారు. వాడరేవు సముద్ర తీరం నుండి శనివారం ఉదయం ముగ్గురు మత్స్యకారులు సముద్రతీరంలో వేటకు వెళ్లారు. ఈ క్రమంలో సూరార సత్య బాబుకు చెందిన ఫైబర్ బోర్డుకు అడుగు భాగంలో రంధ్రం పడింది. గ్రహించిన యజమాని సముద్ర తీరం వారు ఆడపిల్లలు దూరంలో బోటుకు లంగర్ వేసి ఒడ్డుకు చేరారు. అలాగే బోటును బయటకూ తెచ్చేందుకు ఈరోజు వైజాగ్ నుంచి గజ ఈతగాళ్లను పిలిపించి ప్రయత్నించారు. అయితే ఓటు 25 మీటర్ల లోతులో ఉండడంతో ఫలితం కలగలేదు. దీంతో ఈపురు పాలెం ఎస్సై శివకుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని విషయంపై మత్స్యకారులతో ఆరా తీశారు. లోటును ఒడ్డుకు చేర్చేందుకు వృధా అధికారులతో మాట్లాడుతున్నట్లు వివరించారు. ఎస్ఐ వెంట స్టేషన్ సిబ్బంది, మత్స్యకారులు ఉన్నారు.

## అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలపై దృష్టి

### చీరాల టిడిపి అధికార ప్రతినిధి డా.మహేంద్రనాథ్



చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలలో కూడా ముందుంటామని టిడిపి చీరాల అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్ర నాథ్ పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్వర్ణ రోడ్డులోని పెద కాలువ వద్ద కాపులా ఉంటున్నా యానాది కాలనీవాసులకు మహేంద్ర అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేంద్ర నాథ్ మాట్లాడుతూ అకారంగా కురిసిన వర్షాల కారణంగా రైతులతో పాటు ప్రజలు కూడా తీవ్రనష్టాన్ని ఎదుర్కొన్నట్లు వివరించారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని, ఖచ్చితంగా ప్రభుత్వపరంగా ఆదుకుని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు లావేటి శ్రీనివాస్ తేజ, వెలిది అమర్నాథ్, రవితేజ, రబ్బాని, పులి హరికృష్ణ, తెలుగుదేశం కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం మెడికల్ క్యాంప్

ఒంగోలు, మేజర్‌న్యూస్: బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు గత 9 సం.లుగా ప్రతి 2 నెలలకు ఒకసారి దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో జి.బి.అర్.ఫౌండేషన్ సహకారంతో నడపబడుచున్న రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఆదివారం నెల్లూరు బస్టాండ్ దగ్గరలోని టిటిడి కళ్యాణ మండపంలో జరిగింది. ప్రతి రెండు నెలలకు ఒకసారి రెగ్యులర్‌గా జరుగుతున్న ఈ మెడికల్ క్యాంపులో ఈ క్యాంపులో డా.గోపాలం శ్రీమన్నారాయణ, డా.బి.హరిబాబు, డా.జాన్ రిఛార్ట్స్, డా.సందీప్ ప్రకాష్, డా.జి.చైతన్య, డా.యం.శరత్, డా.రవితేజ, డా.ఎస్.ధీరజ్ బాబు, డా.జై దుర్గ ప్రసాద్, డాక్టర్ కొల్లా భారతి, డాక్టర్ చాపల వంశీకృష్ణ మొదలగు డాక్టర్లు పాల్గొని వైద్య సేవలు అందించారని తెలిపారు. తరువాత మెడికల్ క్యాంపు నవంబర్ 3వ తేదిన జరుగుతుందని తెలిపారు.

